---

గోవింద, నిశ్చలానంద మందార మకరంద, నీ నామం మధురం, నీ రూపం మధురం, నీ సరస శృంగార

కీర్తనలు, మధురాతి మధురం స్వామి...ఆహ్...

ఏమొకో.. ఏమొకో.. చిగురుత దరమున యెడ నెడ కస్తూరి నిండెను...

భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదు కదా...

ఏమొకో.. ఏమొకో.. చిగురుత దరమున యెడ నెడ కస్తూరి నిండెను...

కలికి చకోరాక్షికి కడ కన్నులు కెంపై తోచిన చెలువంబిప్పుడిదేమో చింతింపరే చెలులు...

నలువున ప్రాణేశ్వరుపై నాటిన ఆ కొన చూపులూ..... ॥ 2 ॥

నిలువున పెరుకగ నంటిన నెత్తురు కాదు కదా....

ఏమొకో.. ఏమొకో.. చిగురుత దరమున యెడ నెడ కస్తూరి నిండెను... ఆ....ఆ...ఆ.....

జగడపు చనవుల జాజర... సగినల మంచపు జాజర... జగడపు చనవుల జాజర...

తరిత జం జం, జం జం, జం జం జం తిట కటతోం...

మొల్లలు తురుముల మడిచిన బరువున మొల్లపు సరసపు మురిపెమున...

జల్లన పుప్పొడి జారగ పతిపై చల్లేరతివలు జాజర...

జగడపు చనువుల జాజర... సగినల మంచపు జాజర... జగడపు చనువుల జాజర...

త ధనక్ త, జనక్ త, దినిక్ త, తదీం దినకతోం..

బారపు కుచములపైపై కడు సింగారము నెరపెడి గంధవొడి...

చేరువ పతిపై చిందగ పడతులు సారెకు చల్లేరు జాజర...

జగడపు చనువుల జాజర... సగినల మంచపు జాజర... జగడపు చనువుల జాజర...

తత్తదిత్త జనుతాం, కిటకిటతోం.. తత్తదిత్త జనుం, తదిం తకటతోం, తదిం తజను తజను తదింత తదిం

దినత తదిం.. గినత తకిట తకిట త...

www.telugulyrics.org

బింకపు కూటమి పెనగెటి చెమటల పంకపు పూతల పరిమళము...

వేంకటపతిపై వెలదులు నించేరు.. సంకుమ దంబుల జాజర...

జగడపు చనువుల జాజర... సగినల మంచపు జాజర... ॥ 4 ॥

జగడపు చనువుల జాజర... ॥ 3 ॥

www.telugulyrics.org